# పండగ చీర

రచన: శ్రీ ఎ. యమ్. అయోధ్యా రెడ్డి.

మాధవరావుకు అసలు జీవితమంటే భయంలేదు. అలా అని అతడు యాక్సిడెంట్లనుకూడా అలక్ష్యంచేసి నడిరోడ్డుమీద నడవడంలేదు. తాపీగా చార్మినార్ సిగరెట్ వెలిగించి పేవ్‌మెంట్ మీదే నడుస్తున్నాడు.

ఆ నడకలో ఉత్సాహం లేదు – నీరసం వుంది.

అతని ముఖం చిరునవ్వును వెదజల్లడంలేదు, విసుగుదలను ప్రదర్శిస్తోంది.

అతని మనసు అతనివద్దలేదు! దీపావళి పండక్కి భార్య కోరిన కొత్తచీర మీదుంది. కొత్తచీర సెలెక్షన్ గూర్చికాదు అతని తపన! దాని ఖరీదైన రూ.160 మీద అతని ఆంతరంగ ఘోష. భారంగా నిట్టూర్చి పాంటు జేబుల్లో చేతులు దూర్చి నడవసాగాడు.

రేపే దీపావళి! అందరిలో దాన్నిగూర్చిన ఆనందోత్సాహం ప్రతిభింభిస్తోంది. కాని మాధవరావులో ఏదో నిస్సత్తువ, చైతన్యరహితమైన జడ పదార్థమేదో అతని గుండెనిండా అలుముకొంది.

ఉదయం తనకూ, భార్యకూ మధ్య జరిగిన వాగ్వివాదం గుర్తుకొచ్చింది మాధవరావుకు.

'ఏమండీ! ఈ రోజు ఫస్టుకదూ!' బజారు నుంచి మాధవరావు తెచ్చిన కూరగాయల సంచి అందుకుంటూ అంది భార్య కాంతం.

'అవును! ఏం?' ప్రశ్నార్థకంగా కనుబొమ లెత్తాడు మాధవరావు.

'ఈ రోజేకదూ జీతం అందేది!'

'అవును! కాని ఈరోజు జీతం చిల్లిగవ్వకూడా ఇంటికి రాదు!' భార్య అంతర్యం గ్రహించినట్టుగా అన్నాడు.

కాంతం ముఖం చిట్లించి భర్తవైపు చూసింది.

'ఏం? ఎందుకు రాదు? రేపు దీపావళి పండగ తెలుసాండీ!' కాస్త వ్యంగ్యంగా అంది.

'తెలుసు! కాని బయట చాలా బాకీలున్నాయ్. అవి తీర్చాలి ముందు!!' కాంతం ఇచ్చిన కాఫీ అందుకుని

'ఏమిటి అవి? కాస్త చెపుతారూ!'

'చూడు కాంతం! నువ్వంతగా పట్టుపట్టి ఆరాలు తీయాల్సిన అవసరంలేదు. నేనా జీతాన్ని స్వప్రయోజనార్థం ఖర్చు చేయడంలేదు. మొన్న రామారావు దగ్గర అప్పుగా తెచ్చిన 200 రూపాయలు పండగ సామానుకూ, ఇంటి అద్దెకే స్వాహాఅయింది. నేనేంచెయ్యాలి?' కాస్త శాంతంగా అన్నాడు.

'అయితే మిగతా డబ్బేం చేస్తారు?'

ఇంకా మిగతా ఎక్కడుంటుందే?' విసుగ్గా అన్నాడు మాధవరావు 'అసలు నా జీతం ఎంతో నీకు తెలుసా కాంతం?'

'ఎంతేమిటండీ' ఎకసెక్కెంగా సాగదీసింది కాంతం.

'రెండొందల ఏభై రూపాయలు'

'ఏమండీ నాదో చిన్న కోరిక!' మాధవరావు భుజాల మీద చేతులువేస్తూ మృదువుగా అంది కాంతం.

సీరియస్ గా ముఖం పెట్టాడు మాధవరావు 'ఏమిటో అది' భార్యవైపు సూటిగా చూస్తూ అన్నాడు.

'మీరిలా సీరియస్ గా వుంటే నే చెప్పను.'

'సరేలె చెప్పు!'

'నాకు పండగ చీర కొని పెట్టరూ!'

'ఏమిటీ పండగ చీరా!' గతుక్కు మన్నాడు మాధవరావు.

'అవునండీ! ప్రక్కింటి మీనాక్షమ్మగారి ఐదవ కోడలు కొనుక్కుందండీ ఆకుపచ్చ రంగులో ఎర్ర రంగు హంసల బార్డున్న చీర అబ్బ! ఎం చక్కా వుందో!!' మురిపెంగా అంది కాంతం.

'అలాగా! ఎంతుంటుందేమిటి రేటు?' తాపీగా సిగరెట్ ముట్టించి అడిగాడు మాధవరావు.

'అబ్బే ఎంతండీ! నూటాయాభై మాత్రమే! పట్టుబడితే నూటానలభై వరకివ్వచ్చునండీ!!' తేలిగ్గా నవ్వుతూ అంది.

'వాట్! నూటాయాభై రూపాయలే!' నిర్ఘాంత పోయాడు మాధవరావు 'చూడు కాంతం! నీకు నిద్రలో కలలు గనడంవచ్చా?' సూటిగా చూస్తూ ప్రశ్నించాడు.

'ఎందుకూ?'

'ఊరికేలె! వచ్చునా లేదా?'

'ఆఁ! అప్పుడప్పుడు వస్తుంటాయిలెండి. మనం స్వంతంగా కారు కొన్నట్టూ, అందులో ఎక్కి షికారు చేసి నిట్టూరుస్తూ అంది కాంతం.

'అయితే ఓపని చెయ్యి కాంతం!'

'ఏమిటండీ అది?'

'అహా ఏంలేదూ! రేపే దీపావళిగా అందుకే ఈ రాత్రి నిద్దర్లో నేను పండగ చీర కొనిచ్చినట్టూ, నువ్వా

చీర కట్టుకున్నట్టూ కలలు కను. ఇంకేం? నాకు డబ్బును గూర్చిన బెడదుండదు! నీ చీర సరదా తీరుతుంది ఏమంటావ్?'

నవ్వుతూ భార్య ముఖంలోకి చూస్తూ అన్నాడు "బాగానే వుంది సంబరం మూతి విరిచింది కాంతం. ఇందుకేనా తమరు నాకు కలలు కనడం వచ్చా అని అడిగింది?" ఇదిగో చూడండీ! తీక్షణంగా అంది ముఖం లోని కోపమంతా ఆమె కళ్ళలో ప్రతిఫలించింది. "ఇంతకీ మీరు పండగ చీర కొంటారా లేదా! ఇది తేల్చండి ముందు" నిలదీసినట్టుగా అంది.

"అబ్బబ్బ! ఏమిటి కాంతం! నీ వెధవ పట్టింపు నువ్వూ జీతం 250 రూపాయల్లోంచి రామారావు అప్పు తీరుస్తే, మిగిలేది ౫0 రూపాయలే కదుటే! కనీసం చిల్లర ఖర్చుకైనా వుండొద్దేమిటి?" తీవ్రంగా సిగరెట్ నేలకేసి కొడుతూ, అన్నాడు మాధవరావు.

'ఇదిగో చూడండీ!' రుసరుసలాడుతూ అంది కాంతం 'పండగ సామానంతా మొన్ననేగా తెచ్చారు. ఇంకా చిల్లర ఖర్చు లెందుకు? మీదగ్గరున్న 50 రూపాయలకు తోడు మరో నూరు అప్పు తెచ్చి అయినా నాకు పండగ చీర కొనితీరాలి ఏమంటారు?'

మాధవరావు ముఖం కోపంతో ఎర్రబడింది. 'ఏమిటి కాంతం నీ అంతర్యం? నూరురూపాయలు అప్పు తెచ్చి పండగచీర కొనితేవాలా?' ఈసడించుకున్నాడు.

'అవునండీ తెచ్చితీరాలి'

'లేకపోతే' మొండిగా అన్నాడు.

'రేపటి పండగంతా మీ రొక్కరే చేసుకోండి. నేను మా పుట్టింటి కెళ్లిపోతాను'

'ఏం బెదిరిస్తున్నావా?' తీవ్రంగా అంటూ లేచి నిల బడ్డాడు మాధవరావు అతని అభిమానం దెబ్బతింది.

'మీ రేమనుకున్నా నేను పుట్టింటి కెళ్ళేది ఖాయం!' ఏమాత్రం తొణక్కుండా వంటింట్లోకి వెళ్ళిపోయింది కాంతం.

'అయితే నా నిర్ణయం విను!' గట్టిగా వంటింట్లోకి వినిపించేలా అన్నాడు మాధవరావు 'నువ్వెంత బెదిరించినా నేను లొంగేవాణ్ణి కాను. నీ అహంభావం నాకు నచ్చలేదు. చీర కొనాలంటే 100 రూపాయలు అప్పు చేయాల్సిన అవసరంలేదు. నావద్ద అంత కక్కులే వుంది డబ్బు. కాని నీకు చీర కాదుగదా! కనీసం పావలా మల్లెపూలుకూడా తేను. మాటంటే మాటే! భర్తమీద నీ అజమాయిషీ ఏమిటో చూస్తాను' విసవిసా చెప్పులు తొడుక్కొని గుమ్మం దాటబోతూ తిరిగి అన్నాడు 'కాంతం! నేను అంత ఖరీదుపెట్టి నీకు పండగచీర తెస్తానని ఆశ విడువ్. నువ్వు పుట్టింటి కెళతావో మరెక్కడికైనా వెళతావో నీ ఇష్టం'

మాధవరావు బయటికెళ్ళిపోయాడు.

◆ ◆ ◆

చేతిలోవున్న స్టీలుపాత్రను టపీమని నేలకేసి కొట్టింది కాంతం. ఆవేశంతో ముక్కుపుటాలెగరేసింది. మితిమీరిన కోపంతో, చప్పుడయేలా కాళ్లు నేలకేసి బాదుతూ హాల్లోకి వచ్చింది. ఆమె హృదయం కోపంతో రగిలిపోతోంది. అశాంతిగా ఇల్లంతా తిరిగింది. ఏమిటి ఈయన గారి అథారిటీ! చెప్పిన పనల్లా చేస్తూ, పక్కన పేనల్లే పడివుండడానికి తనేమైనా సేవకురాలా? జేబులో డబ్బుందట! అయినా పండుగ చీర కాదుగదా! పావలా మల్లెపూలుకూడా తేరట. ఏమిటీయన అంతర్యం? తను భార్య కదా! పండక్కి కొత్త చీర కట్టుకోవాలని సరదాపడటం తప్పా? పైగా పుట్టింటికి వెళ్ళిపొమ్మని అంతనిష్కర్షగా చెప్తాడా?

తానెక్కడికీ వెళ్ళలేదనేగా అంతటి అలక్ష్యం? చూస్తాను! ఆ అహం ఎంతవరకో. నిజంగానే పుట్టింటి కెళ్ళిపోతాను. ఇకముందు ఆయనగారికి భార్యఅంటే విలువ తెలిసేలా చేస్తాను కాంతం చెప్పలేనంత కోపంతో 'పోతున్నావా! తొందరపడిపోతున్నావా?' అంటూ గొంతు చించుకొని పాడుతున్న రేడియో తలమీద ఒక్కటిమీది దాని గొంతు నొక్కేసింది. తర్వాత అదే కోపంతో పెట్టె, బెడ్ సర్దుకోవడం ప్రారంభించింది.

◆ ◆ ◆

మాధవరావు కోపంగా పళ్లు బిగపట్టి నిట్టూరుస్తూ, ఒక హోటల్లో ప్రవేశించాడు. కాఫీకి ఆర్డరిచ్చి ఓమూల కుర్చీలో చతికిలబడ్డాడు.

మనసంతా అవమానంగా, రోషంగా వుందతనికి. భార్య బెదిరింపు గుర్తుకవచ్చి ఒళ్ళంతా కంపరం పుట్టింది.

సర్వర్ అందిచ్చిన కాఫీ రెండు గుక్కల్లో త్రాగేసి, సిగరెట్ వెలిగించాడు మాధవరావు.

గుండెనిండుగా ఆవరించుకున్న సిగరెట్టు పొగ అతని హృదయంలోని ఆలోచనలను వెలికి తీసుకువచ్చింది.

'ఏమిటి కాంతం దృక్పథం! భర్తనే బెదిరిస్తుందా? మాటల్లో అంతటి అహంభావమా? శాంతంగా ప్రేమతో నచ్చజెపితే తను పండుగ చీర కొనివ్వలేకపోయేవాడా?

పుట్టింటికి వెళ్ళిపోతుందట! వెళ్ళనీ చూద్దాం! తన కేనా పట్టింపులేనిది? తనొక్కడు, ఒంటరిగా దీపావళి

పండుగను ఎంజాయ్ చెయ్యలేదూ! మెల్లగా జేబు తడుముకొని తల వంగిస్తూ నవ్వుకున్నాడు మాధవరావు.

'నా దగ్గర డబ్బు లేదనుకుంది కాంతం! ఒక్క చీరకేం ఖర్మ! ఇంకా ఎక్కువే వుందికూడా. దీపావళి పండుగని బోనస్ కూడా ఇచ్చారు. అయినా సరే! తను కాంతానికి చీర కొనకూడదు. అయినా కాంతం తన పుట్టింటి కెళ్తానని ఇదివరలో ఎన్ని పర్యాయాలు బెదిరించలేదూ!! వెళ్ళిందా మరి?'

ఆఁ! అదేం వెళుతుంది లెద్దూ!! కనీసం బస్సు ఛార్జీలైనా వుండి ఏడ్చాయో లేదో,' తేలిగ్గా నవ్వుకున్న మాధవరావు ఇక భార్యగురించి అట్టే ఆలోచించకుండా బిల్లు చెల్లించి బయటకు నడిచాడు.

♦ ♦ ♦

రామకృష్ణాలో L. S. D. ఇంగ్లీషు పిక్చరు చూసి, హోటల్లో భోజనం పూర్తిచేసి రాత్రి పదిగంటలకు ఇల్లు చేరుకున్న మాధవరావు ఆశ్చర్యపోయాడు.

ఇంటితలుపులు మూసివున్నాయ్. దగ్గరగా వెళ్ళి పరిశీలనగా చూశాడు, తాళం వేసి వుంది.

'అయితే కాంతం అన్నంత పని చేసిందన్నమాట! ఎంత మొండిపట్టుదల గల స్త్రీ!!' కలవరంగా నిట్టూర్చి ప్రక్కింటి రామూను కేకేశాడు మాధవరావు.

రాము చదువుకుంటున్నాడల్లేవుంది. మాధవరావు పిలవగానే రాము ఇంట్లోంచి పరుగెత్తుకుంటూ వచ్చి 'అక్కయ్య ఇవి మీరు రాగానే ఇవ్వమని చెప్పి రిక్షాలో ఎటో వెళ్ళిందండీ!' అని చెప్పి తాళం చెవితోపాటు ఒక కాగితం మడతకూడా చేతిలో పెట్టాడు.

'ఇంకా ఏమైనా చెప్పిందా రామూ!'' ప్రశ్నించాడు.

'లేదండి' అని ఇంట్లోకి వెళ్ళిపోయాడు రాము.

మాధవరావు ఆతృతగా తలుపులు తెరిచి, లైటు వేసి, ఉత్తరం మడత విప్పాడు. అతని మనసంతా డోలాయమానంగా వుంది.

శ్రీవారికి!

పట్టుదల ఫలితాన్నెరుగదంటారు, నిజమే కావచ్చు. కేవలం పండుగ చీరను కోరే అర్హత నాకు లేనప్పుడు ఇంక నేనెందుకిక్కడ? మీ ఇష్టం వచ్చినట్టు శాసించడానికి నేను మరబొమ్మను కాను. రక్తమాంసాలున్న మనిషిని.

పండుగ చీర తెచ్చేంతవరకూ మీ ముఖం చూడను. నేను మా పుట్టింటి కెళ్ళిపోతున్నాను.

—కాంతం.

ఉత్తరం చదివిన మాధవరావుకు కాంతం మనోప్రవృత్తి పూర్తిగా అవగతమైంది. అంతవరకు భార్య గురించి అతనూహించిన అంచనాలన్నీ తారుమారయ్యాయి. తను పుట్టింటి కెళ్ళిపోతానన్న మాటను అక్షరాలా అమలులో పెట్టింది కాంతం.

మాధవరావు చిత్రంగామారిపోయాడు. పండగపూట భార్య లేకపోవడం అతని కేదో తీరని లోటనిపించింది. ఒంటరిగా ఫీలయ్యాడు.

♦ ♦ ♦

మర్నాడు దీపావళి. ప్రపంచాన్ని ఆనంద డోలికల్లో ముంచేస్తూ రానేవచ్చింది.

ఎవ్వరి వదనంలో వీక్షించినా కించిత్తు నిస్పృహ కన్పించడంలేదు. అందరి ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయ్.

ఆనందంతో, అనురాగంతో ఒకరిపై ఒకరు చెణుకులు విసురుకుంటూ సంతోషాంబుధిలో తేలియాడుతున్న భార్యాభర్తలు పండక్కి కట్టించుకున్న కొత్త బట్టలు ధరించి టపాకాయల మోజులో నవ్వుతూ త్రుళ్ళుతున్న బాలబాలికలు, మనుమలను, మనవరాళ్ళనూ, వారి ఉత్తేజాన్ని తిలకిస్తూ తన్మయత్వంతో మురిసిపోతున్న తాతయ్యలు నాయనమ్మలతో దీపావళి ఒక వింత శోభను సంతరించుకొంది.

ఇదంతా తిలకిస్తున్న మాధవరావు హృదయం ఆరాటంతో, పశ్చాత్తాపంతో మూగగా ఘూర్ణిల్లింది. రాత్రినుంచీ అతడు అతి కష్టంమీద హృదయంలో సడల నివ్వని నిగ్రహం క్రమంగా పట్టు దప్పిపోయింది. భార్య కాంతంపైన అంతులేని అనురాగం ఉదయించింది మాధవరావు పశ్చాత్తాప ప్రక్షాళిత హృదయంలో.

వెంటనే బజారుకు వెళ్ళి 200 రూపాయలు ఖర్చుచేసి ముచ్చటైన పండగ చీరకొని అత్తవారి వూరెళ్ళే బస్సు ఎక్కాడు కాంతం మనోనాథుడైన మాధవరావు.

* * * *

'కాంతం!'

'ఊఁ! ఏమిటలా చూస్తారు.'

'నిన్ను చాలా బాధపెట్టాను కదూ!' నొచ్చుకున్నాడు మాధవరావు.

'పరవాలేదు లెండి!' కొత్త చీరలో తన అందాన్ని అద్దంలో తిలకిస్తూ మురిపెంగా అంది కాంతం.

అద్దంలో భార్య ప్రతిబింబం మరింత సుందరంగా అగుపించింది మాధవరావుకి. మెల్లగా వెనకనుంచి వెళ్ళి భార్యను దగ్గరకు తీసుకున్నాడు 'కాంతం! నేనెంత మూర్ఖుణ్ణి!! పండగ చీరలో నీకే కాకుండా అందులో

# జవాబు దొరకని ప్రశ్న

రచన:
శ్రీ పి. సోమినాయుడు.

"ఆడదై పుట్టే బదులు అడవి మానై పుడితే మెరుగు"

ఇది పాత సామెత. కాని రామారావుని అడిగితే తక్కున చెప్తాడు—"ఇంటికి పెద్దకొడుకై పుట్టే బదులు ఇలలో ఇంకేవిధంగా పుట్టినా ఫరవాలేదు" అని. సారీ! రామారావు స్వతహాగా అలా అనే మనిషి కాదు సుమా! కాని అతనిపై నున్న బాధ్యతలు అతనిచేత ఆవిధంగా పలికిస్తాయి అపుడపుడు. రామారావు ఎప్పుడూ అనుకొంటూవుంటాడు. తను పూర్వజన్మలో ఏనాటి పాపమో చేశాడు, అందుకే ఈజన్మలో ఒక ఇంటికి పెద్దకొడుకై పుట్టాను అని.'

రామారావు ఇంటర్మీడియేట్ బొటాబొటి మార్కులతో ప్యాసై కాలేజీలో బి. కాం. లో సీటు భగీరథ ప్రయత్నంమీదపొందాడు. అపుడే తెలిసింది రామారావు వాళ్ళ నాన్నగారైన లక్ష్మీపతికి. ఏమని? ఎవరి కాళ్ళు మెత్తగా వుంటాయో, ఎవరికాళ్ళు మోటుబారిపోయి వుంటాయో. లక్ష్మీపతిగారికి ఆపేరు నేతిబీరకాయవంటిది పేరుకు మాత్రమే. చాలీచాలని తాలూకాఫీసు గుమాస్తా వుద్యోగం, కుచేలసంతానాన్ని జ్ఞాపికి తెచ్చే సంతానం. 'తినగ తినగ వేప తియ్యనంటారు' కాని లక్ష్మీపతిగారు ఎన్ని సంవత్సరాలు సంసారం మోసినా రోజూ ఏదో దిగులే. లక్ష్మీపతిగారి ప్రతిబింబమే రామారావు అందుకేనేమో పెద్దకొడుకుగా పుట్టాడు.

◆ ◆ ◆

నాకు కూడా ఎంత ఆనందముందో ముందు గ్రహించలేను' కాంతం జడలోని మల్లెపూల నాఘ్రాణిస్తూ తృప్తిగా అన్నాడు మాధవరావు.

'మీకు కూడా ఈ చీరలో ఆనందముందా!' ఆశ్చర్యంగా ప్రశ్నించింది కాంతం.

'అవును కాంతం' భార్యను తన వైపు తిప్పుకుంటూ అన్నాడు. 'ఈ చీరలో నువ్వెంత అందంగా వున్నావో తెల్సా! ఈ స్థితిలో నిన్నుచూసి నాకింత అందమైన భార్య వుందంటే నమ్మలేక పోతున్నాను. సుమా! ఇది నాకానందం కాదూ?'

'పోండీ!' సిగ్గుగా అంటూ భర్త హృదయంమీద తలానించుకొంది కాంతం.

పరిమళించిన ఇరువురి హృదయాల్లో అపూర్వమైన కాంతితో, అనురాగాన్ని విరజిమ్ముతూ రెండు మతాబాలు దివ్యంగా వెలిగాయ్.

సాయంత్రం ఐదు కావస్తుంది. అపుడే కాలేజీ వదిలారు యువతీ యువకులు జంటలు జంటలుగా వస్తున్నారు. అందరిలోనూ ఉత్సాహం వెల్లివిరుస్తుంది. కాని అందులో ఒకనికద్దక మాత్రం ఉత్సాహం కళ్ళలేదు. అతనేదో పరధ్యానంగా వున్నాడు, ఏదో ఆలోచిస్తున్నాడు. అతనిని చూడగానే తెలుస్తుంది. ఈకాలంలో యువకుల్లో లేడని. ముఖంలో ఏమాత్రం వుత్సాహంకనిపించుటలేదు. తలమీద వెంట్రుకలు 'అబ్బా! మీరు నూనె రాసుకొనే పండుగ ఎప్పుడు వస్తుందా' అని ఎదురుచూస్తున్నట్టు వున్నాయి. బట్టలు చాలా రూపంగా వున్నాయి. రామారావుని నిలవేసిఅడుగుతున్నట్లున్నాయి. 'ఇంకా మమ్మల్ని ఎన్ని కుట్లు కుడతావో?' అని. ఆంధ్ర సమస్యకైనా జవాబు చెప్పవచ్చునేమో కాని ఆ బట్టలకు ఏం జవాబు చెపుతాడు. అందుకే రామారావు 'ప్రధానమంత్రులు మాట్లాడకుండావుందురు అన్నాడు'........ఆలోచిస్తూ నడుస్తున్న రామారావు తక్కున ఆగాడు. కాలిబొటన వ్రేలుకి రాయి తగలడంవలన బొటాబొటా రక్తం కారిపోతుంది. అదే వేలుకి ఇంతకుముందుకూడా దెబ్బ తగిలింది. బాధ్యతలు మోసే మనిషిమీద అదేపనిగా బాధ్యతలు పడినట్లు తగిలిన వేలుకే మళ్ళీ మళ్ళీ దెబ్బ తగులుతుంది.

'హల్లో రామారావ్!' విశ్వం పిలుపుతో రామారావు ఈ లోకంలో పడ్డాడు.

'ఏంటిరా! ఎప్పుడూ ఏదో ఆలోచనలో వుంటావు? ఎప్పుడు ఉత్సాహంగా వుండడానికి ప్రయత్నించుము బ్రదర్'.

'ఊఁ! ఉత్సాహం' నిట్టూర్చాడు రామారావు మనసులోనే. తనకి తన సౌఖ్యానికి వుత్సాహం కూడానా? విశ్వంలాంటివాళ్లు ఉత్సాహంగా వుండటానికి వాళ్ళు ధనవంతులుగా పుట్టడమే కారణము. విశ్వం పుట్టినపుడు పాలు తాగడానికి ఇబ్బందిగా వుంటుందని అతనినోటికి బంగారు చెంచా తీశారు. అతను అంత ధనవంతుడు. కాని తను? విశ్వం బలవంతంగా హోటలుకి లాక్కుపోతుండగా రామారావు తాత్కాలికంగా ఆలోచనలు ఆపాడు.

◆ ◆ ◆

మరోసారి నిశ్చయించుకున్నాడు రామారావు గట్టిగా. తన తండ్రిని అడగాలి. ఏమైనాసరే, అడిగివెయ్యాలి. ఒక్కటి ఒక్కటంటే ఒకటి టెర్రికాటన్ జత కుట్టించ